# వరద బాధితులకు అండగా బీఆర్ఎస్

**ప్రజాప్రతినిధుల నెల జీతం వితరణ.. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం**

**500 నిత్యావసరాల కిట్లు.. సిద్దిపేట ఐఎంఏ రూ.లక్ష సాయం : హరీశ్‌రావు**



సిద్దిపేట/నారాయణరావుపేట/హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): వరద బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. పార్టీ పరంగా బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నెల జీతాన్ని వరద బాధితులకు వితరణగా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'వరద బాధితులను ఆదుకోవాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల నెల జీతం విరాళం ఇవ్వాలని నిర్ణయించాం' అని ప్రకటించారు. ఎప్పుడూ ప్రజలకు తోడుండే బీఆర్ఎస్, ఇప్పుడు విలయం సృష్టించిన విపత్తులోనూ ప్రజల పక్షాన నిలబడిందని పేర్కొన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎవరికి తోచిన రీతిలో వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

### రేవంత్‌కు పాలనపై పట్టులేదు

సీఎం రేవంత్‌కు కక్షసాధింపు రాజకీయాలు తప్ప పాలనపై పట్టులేదని హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నారాయణపేట మండలంలోని గోపులాపూర్‌లో తురకవానికుంట తెగి రైతు దేవయ్యకు చెందిన 2 ఎకరాల పంట పొలం నష్టపోయింది. హరీశ్‌రావు బుధవారం ఆ రైతు పొలాన్ని పరిశీలించి.. తక్షణ సహాయంగా రూ.10 వేలు అందించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఖమ్మంలో వరద బాధితులకు సహాయం చేద్దామని వెళ్తే కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడులకు పాల్పడ్డారని మండిపడ్డారు.సిద్దిపేట జిల్లావ్యాప్తంగా 700 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వివరించారు.సిద్దిపేట అమర్నాథ్ అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ఖమ్మం వరద బాధితులకు 500 నిత్యావసర కిట్లు పంపనున్నట్టు తెలిపారు. గురువారం ఉదయం 6 లారీల్లో అవి బయలుదేరుతాయని వెల్లడించారు. సిద్దిపేట పట్టణ ఐఎంఏ తమవంతు సహాయంగా రూ.లక్ష విరాళం అందజేసిందని వివరించారు. సిద్దిపేటకు చెందిన చాలామంది వ్యాపారులు తమవంతుగా సహాయంగా వస్తువులు, నిత్యవసర సరుకులు ఇవ్వటానికి ముందుకు వచ్చారని చెప్పారు. అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితి 13 ఏండ్లుగా అమర్‌నాథ్ యాత్రికులకు అన్నదానం చేస్తున్నదని, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నదని, ఇప్పటికే 10 వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేసిందని తెలిపారు.

### జస్టిస్ ఎన్వీ రమణ 10లక్షల విరాళం

- పలువురు ప్రముఖుల వితరణ



హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ వరద బాధితుల కోసం సీఎం సహాయనిధికి రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. న్యూఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో తెలంగాణభవన్ రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు బుధవారం చెక్కును అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌కు సైతం జస్టిస్ ఎన్వీ రమణ రూ.10లక్షల ఆర్థికసాయం చేశారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ నుంచి తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు రూ.కోటి చొప్పున సీఎం సహాయ నిధికి ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితులకు రామోజీ గ్రూప్ రూ.5కోట్లతో 'ఈనాడు సహాయ నిధిని ప్రకటించింది. ఏపీలో వదర బాధితుల సహాయార్థం ఏపీ ఉద్యోగుల జేఏసీ రూ.120కోట్లు విరాళం ప్రకటించింది. భారత్ బయోటెక్ సంస్థ రూ.కోటి విరాళం ప్రకటించింది. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ఖాతాకు జమచేసినట్లు భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ కృష్ణ ఎల్ల, ఎండీ సుచిత్ర ఎల్ల ఓ ప్రకటనలో తెలిపారు.





పూర్తిగా తడిచి ఇంటి ముందు పోగుపడిన సామగ్రిని ఎలా తీసుకెళ్లాలో తెలియక దీనంగా చూస్తున్న ఖమ్మం కాల్వొడ్డుకు చెందిన వృద్ధురాలు, పక్కన ఖమ్మంలోని కాల్వొడ్డులో బురదతో నిండిన వీధి

# 4 రోజులైనా నరకమే

మొదటిపేజీ తరువాయి...

రోజులైన బురద బాధ తొలగలేదు. ప్రభుత్వం 10 కేజీల బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను అందిస్తున్నా కాంగ్రెస్ నాయకులు వారికి అనుకూలమైన వారికే వాటిని అందజేస్తున్నట్టు స్థానిక వరద బాధితులు ఆరోపిస్తున్నారు. నష్టపరిహారం అందించేందుక అధికారులు బాధితుల ఇళ్లకు వెళ్లి వారి బ్యాంకు ఖాతాల వివరాలు సేకరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. బురదతో కూరుకుపోయి మట్టిపట్టిన వాహనాలను వాటి యజమానులు మరమ్మతుల కోసం షెడ్లకు తరలిస్తున్నారు. ఎఫ్‌సీఐ రోడ్డులో నిలిపి ఉన్న లారీల్లో బురద పట్టడంతో వాటిని అక్కడే నిలిపి మెకానిక్‌లతో మరమ్మతులు చేస్తున్నారు.



ఖమ్మం కాల్వొడ్డులో తడిచిన పనికిరాని సామగ్రిని రోడ్డుపై కుప్ప వేసిన కాలనీవాసులు



### పేరుకే ముగ్గురు మంత్రులు

జిల్లాలో ముగ్గురు మంత్రులు పేరుకే ఉన్నారు. వారి వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదు. భారీ వర్షాలు, వరదల గురించి అధికారులు మంత్రులకు చెప్పలేదా? చెబితే మంత్రులు మమ్ములను ఎందుకు పట్టించుకోలేదు? మంత్రుల బంధువులో, కుటుంబ సభ్యులో ఈ ప్రాంతంలో ఉంటే ఇలాగే చేస్తారా చెప్పండి? ఎన్నికలప్పుడు నీతి మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు. మాకు కష్టాలు రాగానే కనీసం కన్పించడం లేదు.

-మంగ, కాల్వొడ్డు, ఖమ్మం



### నిరుడు వరదల్లో.. కేసీఆర్ కాపాడారు

నిరుడు వరదలొచ్చినప్పుడు కేసీఆర్ కాపాడారు. వరదలు వస్తాయని ముందే చెప్పడంతో మా వస్తువులను మేం కాపాడుకోగలిగాం. ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు. వరదలు వస్తాయని ప్రభుత్వం చెప్పలేదు. అందు వల్లనే మాకు ఇంత నష్టం జరిగింది.

- చెరుకూరి జ్యోతి, పద్మావతినగర్, ఖమ్మం



### రోడ్లను శుభ్రం చేయట్లేదు

వరద తగ్గి నాలుగు రోజులవుతున్నా రోడ్లను ఇంకా శుభ్రం చేయట్లేదు. నిరుడు వరదలోనే అప్పటి మంత్రి అజయ్‌కుమార్ ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. వరదల సమయంలో ఆయన కూడా మాతోనే ఉన్నారు. పునరావాస కేంద్రాల్లో మాతోనే తిన్నారు. ఇప్పటి నాయకులెవరూ అలా చేయలేరు.

-జయమ్మ, వెంకటేశ్వరనగర్, ఖమ్మం



### చీకట్లోనే ఉంటున్నాం

4 రోజుల నుంచి చీకట్లోనే ఉంటున్నాం. మా ప్రాంతానికి అధికారులు సరిగా లేరు. అండగా ఉండే నాయకులూ లేరు. కొందరైతే అంతా అయిపోయాక వచ్చి ఫొటోలకు ఫోజులిస్తున్నారు. ముఖ్యమంత్రి ఇస్తామన్న రూ.పది వేల సాయం ఇంకా ఇవ్వనే లేదు. సరుకులు ఇస్తామన్నారు. అవి కూడా కొద్దిమందికే ఇస్తున్నారట.

-సత్యవతి, బొక్కలగడ్డ, ఖమ్మం



### రూ.పది వేలు ఏవీ?

మా ఇంట్లో వస్తువులన్నీ పాడైపోయాయి. క్వింటాళ్ల కొద్దీ బియ్యం తడిసి ముద్దయ్యాయి. ముఖ్యమంత్రి ఇచ్చే రూ.పది వేలు దేనికి సరిపోతాయి? నాలుగు రోజులైనా గ్యాస్ ముట్టించలేదు. ఆకలితోనే ఉంటున్నాం. కనీసం నీళ్లు ఇచ్చేవాళ్లు కూడా లేరు.

-అప్పమ్మ, మోతీనగర్, ఖమ్మం

### ఆకలైతుంది సారూ...



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సీతారాంతండాలో సారు మాకు మరో పది రోజులు భోజనం పెట్టండి సార్ అని ప్రత్యేక అధికారి ప్రత్యేక అధికారి నర్సింహారావును వేడుకుంటున్న మహిళ



రావిరాలలో చెరువు కట్ట తెగి వరద గ్రామాన్ని ముంచెత్తడంతో అరుగుపై ఆరబెట్టిన తడిసిన పుస్తకాలు

# పది రోజులు అన్నం పెట్టండి సారూ!

**అధికారులను వేడుకుంటున్న వరద బాధితులు.. మానుకోటలో ఇంకా మానని వరదగాయం**

**ఇంకా తగ్గని బురద.. భరించలేని దుర్వాసన.. రైతు వేదికలోనే సీతారాంతండా బాధితుల బస**



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాలలో ట్యాంకర్ నుంచి నీళ్లు పట్టుకుంటున్న ప్రజలు

మహబూబాబాద్/నర్సింహులపేట/కురవి, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): 'వండుకునేందుకు పాత్రలు లేవు.. సరుకులు పెట్టుకునే స్థలంలేదు.. ముట్టిద్దామంటే గ్యాస్ పొయ్యి లేదు.. మరో పదిరోజులు అన్నం పెట్టండి సార్' అంటూ మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం సీతారాంతండాలోని ఓ మహిళ బుధవారం గ్రామానికి వచ్చిన ప్రత్యేకాధికారి నర్సింహారావును దీనంగా వేడుకున్నది. ఈ ఘటన వరద బీభత్సం సృష్టించి నాలుగు రోజులు గడుస్తున్నా అక్కడి ప్రజల దయనీయ పరిస్థితికి అద్దం పడుతున్నది. సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించిన తర్వాత పది రోజులకు సరిపడానిత్యావసర సరుకులు పంపిణీ చేసినా వారికి వండుకునే పరిస్థితిలేదు. ప్రస్తుతం సీతరాంతండా ప్రజలకు సమీపంలోని లక్ష్యతండాలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రైతువేదికే దిక్కయ్యింది. అక్కడే అన్నం తింటూ బస చేస్తున్నారు. తండాలో దుర్వాసన భరించలేకుండా ఉంది. సీఎం వచ్చిపోయిన తర్వాత అధికారులు తూతూ మంత్రంగానే పనులు నిర్వహిస్తున్నారు. నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో ఇప్పుడిప్పుడే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి ఒక కుటుంబానికి రెండు మూడు బిందెల కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. కేసముద్రం, డోర్నకల్ తదితర మండలాల్లో పంటపొలాల్లో ఇసుక మేటలు వేసి ఎడారిలా కనిపిస్తున్నాయి. నర్సింహులపేట మండలంలో పెసరపంట చేనులోనే మొలకెత్తింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

### రావిరాలలో మాజీ ఎంపీ కవిత..

వర్షాలకు నీట మునిగిన నెల్లికుదురు మండలం రావిరాల గ్రామాన్ని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బుధవారం సందర్శించారు. వరద బీభత్సానికి కూలిన ఇండ్లు, కొట్టుకుపోయిన గొర్లు, ద్విచక్ర వాహనాలు, కట్ట తెగి చుక్క నీరులేని చెరువును పరిశీలించారు. గడప, గడపకూ తిరిగి బాధితులను అక్కున చేర్చుకుని వారి కన్నీళ్లను తుడిచి ఓదార్చారు. ఈ సందర్భంగా 150 బాధిత కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాలలో బాధిత కుటుంబాలను ఓదార్చుతున్న మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

### రైతువేదికలే దిక్కు..



మహబూబాబాద్ జిల్లా లక్ష్యతండాలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రైతువేదికలో భోజనాలు చేస్తున్న సీతారాంతండా వరద బాధితులు. భారీ వర్షాలతో ఇల్లు మునిగి కట్టుబట్టలతో వచ్చిన తమకు కేసీఆర్ నిర్మించిన రైతువేదికనే ఆసరాగా నిలిచిందని వరదబాధితులు కన్నీటిపర్యంతమయ్యారు.



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం వెంకటగిరి సూరారం చెరువు వద్ద పంట పొలాల్లో ఇసుక, కంకర మేటలు



### గింజ కూడా చేతికిరాదు

రెండు ఎకరాల్లో పెసర పంట వేసిన. తెంపుదామనుకున్న సమయంలో వాన మొదలై పంట మొత్తం నేల పాలైంది. వరదకు తడిసి కాయ మొలకెత్తింది. రెండెకరాల్లో పుట్టెడు పెసళ్లు వస్తాయనుకున్నా. గింజ కూడా చేతికి వచ్చే అవకాశం లేదు. నాకు రూ. 60 వేల వరకు నష్టమైంది. ఇంత జరిగినా అధికారులు మా పంటలు చూసేందుకు రాలేదు.

- గుగులోతు పట్టాభి, దూప్యతండా, నర్సింహులపేట మండలం, మహబూబాబాద్ జిల్లా


**THE FEDERAL BANK LIMITED**
**Regd. Office: Aluva, Kerala.**

ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail:bgrr-cpc@federalbank.co.in Ph:080-22074610//24/25

BGRR/Online Auction/2024-25 — **PUBLIC NOTICE GOLD AUCTION** — 04/09/2024

Notice is hereby given to the public in general and the account holders in particular that e-auction of the pledged gold ornaments in the below mentioned account/s will be conducted by Federal Bank Ltd, on 18.09.2024 through online portal, https://gold.samil.in interested buyers may log on to the auction portal or contact the Bank at contact@federalbank.co.in for further information. In case e-auction is not materialised for any reason on the date mentioned above, with respect any or all items of the of the pledged ornaments, Bank shall be conducting private sale of the items on any susequent date/s without further notise.

**Br. Hyderabad / Alkapur Township :-** 23256800022726,23256800025711,23256800028087,23256800028558, 23256800029960,23256800034317,23256800035991. **Br. Telangana / Hanamkonda:-** 23426800001075. **Br. Hyderabad/ECIL Cross Roads:-** 16026100194916,16026800037951,16026800041144,16026800042415. **Br. Hyderabad / Vanasthalipuram :-** 19436100055149,19436800010949. **Br.Hyderabad/Malakpet:-** 18266100118170,18266100118543,18266800048727,18266800051390. **Br. Hyderabad / Lakadikapul :-** 13326800060570,13326800062337,13326800063418,13326800066981, 13326800067286. **Br. Telangana / Karimnagar :-** 23086800021117,23086800023394,23086800023675. **Br. Telangana / Kukatpally :-** 15696100625555,15696100625621,15696100625845,15696100626223, 15696800079004,15696800081083,15696800081158,15696800083915,15696800087429,15696800087577, 15696800088054,15696800090282,15696800090290,15696800096487,15696800104406,15696800107490. **Br. Telangana / Malkajgiri :-** 16676100131456,16676200017357,16676800015454,16676800015934, 16676800016270,16676800022716. **Br. Hyderabad / Madhapur :-** 15556800004727,15556800005286. **Br. Telangana / Nizamabad :-** 23076800009667,23076800010624. **Br. Hyderabad / Punjgutta :-** 14736100166779,14736800018312,14736800018403. **Br. Telangana / Secunderabad :-** 13956100067212,13956800047167,13956800047936,13956800055475, 13956800057760.13956400022214,13956400021745,13956400023592,13956400025845,13956400022149, 13956400022792,13956400025118,13956400019848,13956400022594,13956400022792,13956400025134, 13956400022446,13956400021745,13956400022370,13956400025142,13956400022453,13956400022461, 13956400022487,13956400023220,13956400022669,13956400022479. **Br. Telangana / Seri Lingampally :-** 16886100331689,16886100332612,16886800024592,16886800053922, 16886800055695,16886800059747,16886800061172. **Br. Telangana / Uppal Kalan :-** 15836100306141,15836800034753,15836800037079. **Br. Telangana / Warangal :-** 17566800014251,17566800015886.

Bangalore 04-09-2024 — For The Federal Bank Ltd — Senior Vice President & Zonal Head